R. REPUBLIC HINDUSTAN

రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 ఆదిలాబాద్ సంచిక : 305 గురువారం 7 నవంబర్ 2024

పేజీలు : 4

వెల : 5/-



Endoscopic Spine Surgery

వెన్నుముక (SPINE) మరియు నరాల వ్యాధి నిపుణులు

కోత లేకుండా టెలిస్కోప్ ద్వారా

వెన్నుముక మరియు నరాల ఆపరేషన్

ఆపరేషన్ యొక్క ప్రయోజనాలు

- ఆపరేషన్ సురక్షితంగా జరుగుతుంది.
- 24 గంటలలోపు డిశ్చార్జి చెయబడును.
- రోగి వెంటనె నడవవచ్చును.
- వృద్ధులు మరియు ఊబకాయం ఉన్న రోగులకి అనుకూలమైనది.

అత్యాధునిక MRI మరియు CT స్కాన్ సౌకర్యాలు

డాక్టర్. సతీష్ స్వామి

ఎండోస్కోపిక్ స్పైన్ సర్జన్ మరియు న్యూరో సర్జన్

సిటి హాస్పిటల్ - శివాజీ నగర్, వాడియా, నాందేడ్.

904 999 2351




## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అత్యంత వృద్ధుడు

- 78 ఏళ్ల వయస్సులో గెలుపొందిన ట్రంప్
- ఒకే టర్మ్‌లో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తి ట్రంప్
- కమలాహారిస్‌పై విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్
- రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ట్రంప్..

# పదెకరాలకే రైతు భరోసా!

- మార్గదర్శకాలు సిద్ధం అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్
- నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ.
- పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది
- పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సన్నద్ధం



హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబ రోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు - మిగతా3లో



# సైబర్ మోసాలపై అవగాహన

- ఆ పని చేసి కోట్ల రూపాయలు వెనక్కి తెప్పించాం: మంత్రి శ్రీధర్ బాబు..
- టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయి
- ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారు
- "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి

హైదరాబాద్

సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్-2024 (హ్యాక్ 2.0)ను జ్యోతి ప్రజ్వలన చేసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. - మిగతా3లో

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు



- కుటుంబ సర్వే పేరుతో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీత
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపాటు
- రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



## నిలిచిపోయిన మద్యం సరఫరా

హైదరాబాద్

సాంకేతిక సమస్య కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. మద్యం డిపోల నుంచి డీలర్లు మద్యం తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మద్యం సరఫరా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం రాత్రిలోపు సర్వర్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



## మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త..

- పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి'
- దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు
- రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ




గత ప్రభుత్వం ఇచ్చిన టెండర్‌పై

## సర్కార్ కీలక నిర్ణయం

- 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ జీవో జారీ
- హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు
- త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం



- ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాలు
- ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్
- ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు.
- ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదు
- తర్వాత విడుత నుంచి మాత్రం రేషన్ కార్డు కంపల్సరీ చేయబోతున్నట్టు స్పష్టం

హైదరాబాద్

తెలంగాణలో ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు ఒక ఎత్తు అయితే ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు. ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అందుకే నిబంధనల్లో కాస్త సడలింపులు ఇస్తోంది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్న మంత్రి ప్రకటించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మాట్లాడిన గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ గుడ్ న్యూస్ చెప్పారు. రేషన్ కార్డు లేకపోయిన పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అయితే మొదటి విడతకు మాత్రమే ఇది పరిమితం అవుతుందని తెలిపారు మంత్రి. ప్రస్తుతం జరుగుతున్న కుటుంబ సర్వే పూర్తి అయిన తర్వాత అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదన్నారు. - మిగతా3లో



## 370 అధికరణ పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

- విపక్ష బీజేపీ సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళం మధ్య ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం
- ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి
- జమ్మూకశ్మీర్‌కూ స్పెషల్ స్టేటస్ కావాలి
- ఉప ముఖ్యమంత్రి చౌదరి

# సిబ్బంది స్వీయ రక్షణతో పాటుగా ప్రజా ఆస్తులను రక్షించే శిక్షణ ను నేర్చుకోవాలి






**: జిల్లా ఎస్పీ**

**మాబ్ ఆపరేషన్ పై ప్రత్యేక శిక్షణ అందించిన జిల్లా ఎస్పీ.**

**సిబ్బంది అసాంఘిక సంఘటనల సమయంలో అప్రమత్తమై విధుల ను నిర్వర్తించాలి.**

**అత్యవసర పరిస్థితుల్లో మాబ్ ఆపరేషన్ పై సిబ్బంది చేయవలసిన విధులపై శిక్షణ.**

**సాయుధ సిబ్బందికి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు లాఠీ డ్రిల్, గ్యాస్ ఆపరేషన్, ఫైరింగ్ పై శిక్షణ కార్యక్రమం.**

**రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా సాయుధ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సమక్షంలో స్వయంగా జిల్లా ఎస్పీ పాల్గొంటూ సాయుధ సిబ్బందికి అసాంఘిక సంఘటనలో చోటు చేసుకున్నప్పుడు స్వీయ రక్షణతో పాటు ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ప్రాణాలను కాపాడే సమయంలో చేసే మాబ్ ఆపరేషన్ శిక్షణలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా అల్లరి మూకలు, అసాంఘిక శక్తులు ప్రభుత్వ ఆస్తులను ప్రజల ప్రాణాలను కాపాడే సమయంలో చేయవలసిన విధులపై ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేసి పరిశీలించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అల్లరి మూకల విధ్వంసం ఎక్కువగా ఉన్నప్పుడు రాళ్లదాడి, కర్రలతో దాడి లాంటి సందర్భాలు ఏర్పడతాయని వాటిని ఎదుర్కొనే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని తెలిపారు. మాబ్ ఆపరేషన్ అనే పద్ధతిలో మొదటగా ప్రజలకు ఎరుపు రంగు వస్త్రంపై ప్రజలు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలనే సూచనలు తెలియజేస్తూ అప్పటికి వినకపోయేసరికి గ్యాస్ ద్వారా వారిని చదరగొట్టే ప్రయత్నం చేయాలని, లేనియెడల లాఠీ చార్జ్, మరి ఎక్కువ విధ్వంసం జరిగిన సందర్భంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అనే అంశాలపై శిక్షణ అందించారు. గాయపడిన ప్రజలను కాపాడడానికి చేయవలసిన డ్రిల్ ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది. అదేవిధంగా ఎక్కువమంది అల్లరి మూకలు పోలీసులపై దాడి చేసినప్పుడు అడ్డుకోవలసిన తీరు పై శిక్షణను అందించారు. ప్రతి ఒక్కరు అల్లరిముకల పైకి ఒంటరిగా వెళ్లకూడదని సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉంటూ ఆపరేషన్ నందు పాల్గొనాలని తెలిపారు. మాబ్ ఆపరేషన్ నందు పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరు రైట్ గేర్ ఎక్విప్మెంట్ అనగా లాటి హెల్మెట్ బాడీ ప్రొటెక్టర్ లాంటవి ఖచ్చితంగా ధరించి పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎ చంద్రశేఖర్, రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, క్యూఆర్టి, సాయుధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్‌లో ఘనంగా జల్ ఉత్సవం వేడుకలు




**రిపబ్లిక్ హిందుస్థాన్, నార్నూర్ :** బుధవారం రోజు నార్నూర్ లో జల్ ఉత్సవాన్ని ఉత్సాహపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల విద్యార్థులు, బ్లాక్ అధికారులు, ప్రత్యేకాధికారి మరియు స్థానిక ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు. ఇంజనీర్ ఇన్‌చీఫ్ (ఈఈ) రూరల్ వాటర్ సప్లై (ఆర్‌డబ్ల్యూఎస్) వివిధ జల వనరుల వివరాలను అందించడంతోపాటు, ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫాక్ట్ షీట్లను పంచడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని స్థాయిల అధికారులు, ప్రజలు జల సంరక్షణ పై ప్రతిజ్ఞ చేయగా, ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రత్యేకాధికారులు, విద్యార్థులు కలిసి జలభాండన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించ బడ్డాయి, ఇవి నీటి సంరక్షణకు ప్రాధాన్యతను స్మరింపజేస్తూ ప్రజల్లో జాగృతి కలిగించాయి. ఈ జల్ ఉత్సవం ద్వారా నీటి పరిరక్షణకు సంబంధించిన అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషించింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత: రాణా ప్రతాప్

**రిపబ్లిక్ హిందుస్థాన్ నల్లబెల్లి:** భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ముచ్చింపుల గ్రామానికి చెందిన నల్లబెల్లి మేగం, ఇనగల రవి, దైనంపల్లి సుమన్, గోలకొండ రవి, దూపెల్లి స్వామి, బొట్ల కిషోర్ లను భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్, సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, భారతీయ జనతా పార్టీలో చేరేవారందరికీ సముచిత న్యాయం కల్పించి మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోర్చ జిల్లా అధ్యక్షులు బనోత్ వీరన్న, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను, మండల యువ మోర్చ నాయకులు తిరుపతి, బూత్ అధ్యక్షులు చిరంజీవి మరియు



తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీడియా కాన్ఫెడరేషన్ తెలంగాణ కార్యదర్శిగా కె నరేష్ కుమార్



**రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్:** నేషనల్ మీడియా కాన్ఫెడరేషన్(జర్నలిస్ట్) సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కే నరేష్ నీ ఏకాగ్రేయంగా నియమించారు. నేషనల్ మీడియా కాన్ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లునేషనల్ మీడియా కాన్ఫెడరేషన్, చైర్మన్ కదం సురేష్ , జాతీయ అధ్యక్షురాలు రూమ హజారికా తెలిపినారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నరేష్ ఆరోగ్యజ్యోతి తెలుగు దినపత్రిక ఎడిటర్ గా పనిచేస్తున్నారు. నేషనల్ మీడియా కాన్ఫెడరేషన్ జాతీయ చైర్మన్ కదం సురేష్, జాతీయ అధ్యక్షురాలు రూము హజారికాలు మాట్లాడుతూ భారతీయ మీడియా వ్యక్తులను ఏకతాటిపైకి తెచ్చి, సంఘానికి తోడ్పడాలన్నారు. నరేష్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. ఐక్యంగా నిలవడానికి యొక్క లక్ష్యాలు మరియు లక్ష్యాల గురించి కృషి చేయాలన్నారు. ప్రభుత్వాన్ని అధ్యయనం చేయడానికి. మీడియా విధానాలు మరియు మీడియా పెద్దల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు వారి అభివృద్ధి మరియు సంక్షేమం కోసం పనిచేయడానికి తగిన సూచనలు ఇవ్వ లని వారు పేర్కొన్నారు. రాష్ట్రం మరియు దేశంలో బలమైన %చీవీజ% యూనిట్‌ను నిర్మించడంలో మీ అనుభవం, ఆసక్తి మరియు చిత్తశుద్ధి గల ప్రయత్నాలను దృష్టిలో ఉంచుకుని, డిసెంబర్ 2027తో ముగిసే కాలానికి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కే నరేష్ కొనసాగుతారని వారు తెలిపారు. 7నవంబర్, 2024న కే నరేష్ కుమార్ కి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియామకపుఅపాయింట్‌మెంట్ ఇవ్వ డం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీని అభివృద్ధి చేయాలని తెలిపారు అంతేకాకుండా ప్రతి మండలం ప్రతి జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలు వేయాలన్నారు.

## మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త



**న్యూఢిల్లీ:** ఉన్నత విద్యా సంస్థల్లో చేరాలనే ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి తమ కలలను సాకారం చేసుకోలేకపోతున్న మధ్య తరగతి విద్యార్థులకు కేంద్రం చల్లటి కబురు చెప్పింది. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారంనాడు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పీఎం విద్యాలక్ష్మి పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు 'విద్యా లక్ష్మి పథకం' ద్వారా రుణాలు పొందవచ్చు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదని క్యాబినెట్ సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు. రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుంది. ఈ పథకం కింద ఏటా గరిష్టంగా 22 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని కేంద్ర మంత్రి చెప్పారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకూ ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10 లక్షల వరకూ 3 శాత వడ్డీ రాయితీ కల్పించనున్నారు. పీఎం వద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి ఉన్నత విద్యతకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.

## మహిళ, కుమార్తె, కుమారులు కాల్పుల్లో మృతి.. మరో చోట భర్త మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు



**లక్నో:** మహిళ, ఆమె కుమార్తె, కుమారులు కాల్పుల్లో మరణించారు. ఇంట్లోని బెడ్ రూమ్స్‌లో వారి మృతదేహాలను పోలీసులు గమనించారు. గంట తర్వాత నిర్మాణ స్థలం వద్ద ఆమె భర్త మృతదేహాన్ని గుర్తించారు. ఆ వ్యక్తి తన కుటుంబ సభ్యులను గన్‌తో కాల్చి చంపి ఆ తర్వాత కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. భదాయిని ప్రాంతంలో నివసించే రాజేంద్ర గుప్తా ఇంటి తలుపులు మంగళవారం ఉదయం తెరుచుకోలేదు. ఆ ఇంట్లోకి వెళ్లి చూసిన పని మనిషి షాక్ అయ్యింది. రాజేంద్ర గుప్తా భార్య 45 ఏళ్ల నీతూ, పిల్లలైన 25 ఏళ్ల నవనీంద్ర, 16 ఏళ్ల గౌరాంగి, 15 ఏళ్ల ఏళ్ల శుభేంద్ర గుప్తా కాల్పుల గాయాలతో మరణించారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గంట తర్వాత ఒక నిర్మాణ స్థలం వద్ద రాజేంద్ర గుప్తా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. నిద్రిస్తున్న భార్య, పిల్లలను కాల్చి చంపిన తర్వాత అతడు కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

మరోవైపు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజేంద్ర గుప్తా ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రెండో భార్య అయిన నీతూతో గొడవ వల్ల ఆమెతోపాటు పిల్లలను చంపినట్లు అనుమానిస్తున్నారు. అయితే రాజేంద్రకు సుమారు పది ఇళ్లు ఉన్నాయని, నెలకు లక్షల్లో అద్దె వస్తుందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆస్తి వివాదం కోణంలో కూడా దర్యాప్తు చేస్తామని చెప్పారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రజలు అందుబాటులో ఉండి అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి











జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

**రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్/ఇచ్చోడ :** బుధవారం స్థానిక ఓల్డ్ హౌసింగ్ బోర్డు మున్సిపాలిటీలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వే ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా ప్రజలు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని జిల్లా పాలనాధికారి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1,97,000 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందనీ, దీనికి సంబంధించిన 2012 ఎన్యుమరేషన్ బ్లాక్ లు ఉన్నాయని 213 మంది ఎన్యుమరెటర్ల ను నియమించామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రైమరీ స్కూల్ టీచర్స్ లకు ట్రైనింగ్ ఇచ్చి ఈరోజు మొత్తం కిట్ తో సహా వారిని సర్వేకు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్ 37 కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ , ప్రత్యేక అధికారి, తదితరులతో కలిసి సమగ్ర ఇంటి సర్వేలో మూడు నాలుగు ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకొని ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరిగిందని అన్నారు. మేజర్ గా మున్సిపాలిటీ ఎన్యుమరేటర్ లు ఉన్నారని వీరికి అదనంగా ఒక బిల్ కలెక్టర్ ను ఇవ్వడం జరిగిందని, బిల్ కలెక్టర్ ఇంటి నెంబర్ జాబితాలో ఇండ్లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని సర్వే చేయాలని వారి ఆధార్ , ఫోన్ నెంబర్ తదితర వివరాలు రేషన్ కార్డు ధరణి పాస్ బుక్ అటవీ ప్రాంతంలో ఉండేవారు కూడా అటవీ హక్కు పత్రాలు నమోదు చేసుకోవాలనీ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కుటుంబం లోని మీ డీటెయిల్స్ ఫామ్ కు సంబంధించి ఎనిమరేటర్ కు వివరాలు ఇవ్వాలని ప్రతి ఒక్క ఇంటిని సర్వే చేసి ఇండ్ల జాబితా పూర్తి చేయాలనీ, సమగ్ర పూర్తి సర్వేకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వచ్చినపుడు రేషన్ కార్డు ఆధార్ కార్డు ధరణి పాస్ బుక్ ఆర్వో ఎస్ ఆర్ పాస్ బుక్ అన్ని వివరాలతో సిద్ధంగా ఉండి సహకరించాలని ప్రజలను కోరారు.ఒక కుటుంబం కు 30 నిమిషాల సమయం సర్వే చేయడానికి పడుతుందని, ఇప్పటివరకు జిల్లాలో 1, లక్ష 97 వేల కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఇంకా కొంత కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు.

**ఈ సర్వే ద్వారా ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా గుర్తించి పూర్తి వివరాలను సిబ్బంది నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.**

ఈ సర్వేలో భాగంగా తమ దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ముఖ్యంగా ఆదిలాబాద్ లో కొంతమంది అద్దె ఇళ్లలో ఉంటున్న వారు సర్వే కోసం వెళ్లిన వారితో తమ వివరాలు గ్రామాల్లో నమోదు చేసుకుంటామని తెలియజేస్తున్నారని, ఇలాంటి వారు తమ గ్రామాలలో సర్వేకు వచ్చిన అధికారులకు ముందస్తుగా అక్కడే నమోదు చేసుకునేందుకు పూర్తి వివరాలు సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. వారు నివసించే ప్రాంతంలోని పూర్తి నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు అడవి ప్రాంతంలో ఉండేవారు సైతం తమ అటవీ హక్కు పత్రాలను తమ వద్ద ఉంచుకొని సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఇండ్ల జాబితాను గుర్తించే సర్వే కొనసాగుతున్నదని, త్వరలో సమగ్ర సర్వే లో అన్ని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, అన్ని వివరాలతో సిద్ధంగా ఉండి అధికారులకు సహకరించాలని , మున్నిలిటీల్లో ఆయా కాలనీల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు ఈ సర్వేలో పాల్గొని సర్వే విజయవంతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సర్వేలో మున్సిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ఇండ్ల జాబితా సర్వే లో నిర్లక్ష్యం... షోకాజ్ నోటీసులు ఇచ్చిన కలెక్టర్**

**ఇచ్చోడ :** ఇంటింటి ఇండ్ల జాబితా సర్వే లో నిర్లక్ష్యం వహించిన ఎంపిడిఓ,పంచాయితీ సెక్రటరీ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.ఇచ్చోడ మండలం గెర్జం, ముఖార కె గ్రామాల్లో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వే ను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఇచ్చోడ మండలం ముఖర కె లో సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాన్ని , ఏపుగా పెరిగిన టెకుచెట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు నుండి ప్రారంభమైన ఇండ్ల జాబితా సర్వే లో జిల్లా పాలనాధికారి ఇచ్చోడ మండలం గర్జం, ముఖరా కె లో పర్యటించి ఇంటింటి ఇండ్ల జాబితా సర్వేను దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా గెర్జం గ్రామం లో ఇళ్ల జాబితా సర్వే సరిగా నిర్వహించకపోవడం తో, స్టిక్కర్ల పై సరైన వివరాలు నమోదు చేయకపోవడం, సర్వే కు సంబంధించి మ్యాప్ ద్వారా ఎక్కడి నుండి ఎక్కడి వరకు సర్వే నిర్వహించాలో ముందుగా నిర్ధారించక పోవడం, సర్వేలో అన్ని తప్పులు నమోదు చేయడం తో ఎంపిడిఓ లక్ష్మణ్, .కైలాస్, పంచాయితీ సెక్రటరీ సయ్యద్ ఏజాజ్ హస్మి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గత కొద్ది రోజులనుండి సమగ్ర ఇంటింటి ఇళ్ళ జాబితా, పూర్తి సర్వే పై శిక్షణలు, సమావేశాలు, గూగుల్ మీట్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పూర్తి అవగాహన , దిశా నిర్దేశం చేసినప్పటికీ విధులు సక్రమంగా నిర్వహించకపోవడం తో విధులలో నిర్లక్ష్యం వహించినందున వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే , కుటుంబ వివరాల షెడ్యూల్ ఫారం (స్టిక్కర్)లో ఉన్న వివరాలు ఎన్యుమరేషన్ బ్లాక్ నెంబర్ లో జిల్లా కోడ్, మండలం కోడ్,, ఈ. బి నంబర్, జిల్లా పేరు, మండలం పేరు, (గ్రామ పంచాయితి) మున్సిపాలిటీ పేర్లు, ఆవాసం పేరు, వార్డ్ నెంబర్ , ఇంటి నెంబర్ , కుటుంబ క్రమ సంఖ్య ఇవన్నీ తప్పనిసరిగా ఫారం లో నమోదు చేయాలి, దీనికి విరుద్ధంగా స్టిక్కర్ లో నమోదు చేయకపోవడం, పేర్లు తప్పుగా నమోదు చేయడం స్వయంగా గమనించిన జిల్లా పాలనాధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులందరూ ఎక్కడెక్కడ పొరపాట్లు ఉన్నాయో చూసి వాటిని సరి చేయాలనీ ఆదేశించారు. సర్వే లో తప్పులు దొర్లకుండా అతి జాగ్రత్తగా సర్వే నిర్వహించాలని అన్నారు.అనంతరం ముఖారా కె ఇంటింటి సర్వేను పరిశీలించి పకడ్బందీగా ఇండ్ల జాబితా వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఓ, ఏవో, పంచాయితి సెక్రటరీ , కారోబార్, తదితరులు పాల్గొన్నారు.

# పదెకరాలకే రైతు భరోసా!

-మొదటిపేజీ తరువాయి

చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది.

**వానాకాలం నుంచా? యాసంగి నుంచా?**

రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం.ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి



రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి.

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు



సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఆనాడు కేసీఆర్ మోసం చేస్తే... ఇప్పుడు కులగణన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నాలు చేస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని, కానీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కులగణన చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలను నెరవేర్చారా? అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... బీసీ డిక్లరేషన్ నెరవేర్చకుండా కులగణన అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనుక లోగుట్టు ఏమిటో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోర్టుల పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంతమంది బీసీలు ఉన్నారని నిలదీశారు. రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కులగణన చేపడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి కులగణనపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎక్కడకు రమ్మన్నా తాము సిద్ధమే అన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని మంత్రి అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశాం" అని చెప్పారు.

## ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

తర్వాత విడుత నుంచి మాత్రం రేషన్ కార్డు కంపల్సరీ చేయబోతున్నట్టు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ఎప్పుడే ప్రారంభించిన ప్రభుత్వం తొలి విడతలో ఇంటి స్థలం ఉండి గృహాలు లేని వారిపై ఫోకస్ పెట్టింది. వీళ్లకు ఇళ్లు కట్టించే ఇచ్చే బాధ్యత భుజాన వేసుకుంది. రెండో విడతలో స్థలం కూడా లేని వారికి ఇళ్లు కట్టించి ఇస్తారు. నవంబర్ ఆరు నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుంది. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. ఒకసారి సమాచారం సేకరించిన తర్వాత దాని ఆధారంగా గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులను నిర్ణయిస్తారు. నవంబర్ 15వ తేదీ నుంచి 20 మధ్య ఈ గ్రామసభలు జరగనున్నాయి. గ్రామస్థులు సమక్షంలో అర్హులు ఖరారైన తర్వాత వారికి స్థలం కేటాయిస్తారు. కేంద్రం చెప్పిన నిబంధనల ప్రకారం 80 గంజాల వరకు స్థలం ఇస్తారు. ఆయా గ్రామాల్లో స్థలం అందుబాటులో ఉంటే సరేసరి లేకుంటే కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఇస్తారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు అవకాశం లేకుండా ఉండేందుకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో పర్యవేక్షణకు అధికారులను ప్రభుత్వం నియమించనుంది. ఈ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక, రాయితీపై మిగతా నిర్మాణ సామగ్రి సప్లై చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నియోజకవర్గానికి తొలి దశలో 3,500 ఇళ్లు కేటాయించి అవి నిర్మాణాల పూర్తి అయిన తర్వాత రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఇలా ఐదేళ్లలో తెలంగాణ వ్యాప్తంగా 20 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

### ఎమ్మెల్యేలకు ఎదురు తిరిగిన ద్వితీయ శ్రేణి నాయకులు

**నల్గొండ :** సమగ్ర కుటుంబ సర్వేపై పార్టీ కార్యకర్తల్లో అవగాహన కల్పించి గ్రామాల్లో ప్రజలకు వివరించేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల వారీగా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. మూడు రోజుల కిందట నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ హాజరయ్యారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ ఎమ్మెల్యే), మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశానికి గైర్హాజర్ అయ్యారు. సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలన్న అంశాలపై ముఖ్య కార్యకర్తల కోసం నిర్వహించిన సమావేశంలో కేడర్ అంతా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై, హామీల విస్మరణపై భగ్గు మంది. ఎమ్మెల్యేలను నిలదీస్తూ ముఖ్య కార్యకర్తలు మాట్లాడిన వీడియో ఓకటి మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ ఈ వీడియోను వైరల్ చేస్తోంది.పార్టీ పరిస్థితిపై మాట్లాడేందుకు అవకాశం వచ్చిన జిల్లా కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ప్రభుత్వ పాలనపై విరుచుకు పడింది. నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచర నాయకుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుమ్మల మోహన్ రెడ్డి ముందుగా ఈ అంశాలను లేవనెత్తారు. ఆయనను మరికొందరు నాయకులు కూడా అనుసరించి తమ గోడును వెళ్లబోసుకున్నారు.అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పది నెలల పాలనా కాలం ముగిసినా అమలు చేయకపోవడాన్ని నిరసించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదు..? గ్యాస్ డబ్బులు ఎందుకు రావడం లేదు..? ఉచిత కరెంటు ఇంకా అందరికి అందడం లేదు. ఆరు గ్యారంటీలేమయ్యాయి..? అంటూ వారు ఎమ్మెల్యేలను నిలదీశారు. " కేడర్ అంతా ఊరూరూ.. పల్లె పల్లెకు తిరిగి పనిచేస్తేనే మీరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. కానీ, పార్టీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు కావడం లేదు. ఊళ్లలో ప్రజల ముందు తలెత్తుకోలేక పోతున్నాం.." అంటూ ముఖ్య కేడర్ అసంతృప్తి వ్యక్తం చేసింది.జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. కొనుగోలు కేంద్రాల్లో ఇరవై రోజులుగా రైతులు పడిగాపులు గాస్తున్నారు. ఎందుకు త్వర త్వరగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు వేస్తున్న ప్రశ్నలకు సమాధం చెప్పలేక పోతున్నామని వాపోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే పౌరసరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా లాభం లేకుండా పోయిందని విరుచుకుపడ్డారు.సన్నాలకు ఇస్తామన్న రూ.500 బోనస్ సంగతి కూడా మర్చిపోయారని, నిత్యం భారీగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని కళ్లాల్లో ధాన్యం తడిచిపోయిన రైతులను చూస్తుంటే వారిని ఎలా సమాధాన పరచాలో తెలియడం లేదని .. ఈ అంశాలన్నింటినీ ఎమ్మెల్యేలు మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం విశేషం.

# సర్వేకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి :** సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం గణపురం మండలం 3వ వార్డు, భూపాలపల్లి మండలం కృష్ణ కాలనిలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదల కుండా వివరాలు సేకరణ చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందనే అపోహ వద్దని వివరాలు గోప్యతగా ఉంచుతామని అన్నారు. బుధ గురువారాల్లో రెండు రోజుల పాటు గ్రామ పంచాయతి, మున్సిపాలిటీలో సమగ్ర ఇంటింటి కుటుంబ జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఒక్క ఇంటిని కూడా వదల కుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. 6వ తేది 7 వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తామని, తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8వతేదీ నుంచి సమగ్ర సర్వే మొదలవుతుందని, ఈ రెండు రోజులు ఎన్యుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ కలిపి మొత్తం 1,31,030 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 993 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 934 మంది ఎన్యూమరేటర్లు, 101 మంది సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. గణన ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా ప్రత్యేక అధికారులకు, సూపర్ వైజర్లుకు, ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడి, విఓఎస్ సిబ్బంది సర్వే ప్రక్రియకు వినియోగిస్తున్నామని తెలిపారు. సర్వే వివరాలను ఏరోజు కారోజు డేటా ఎంట్రీ చేసేందుకు జరుగుతుందని, ఇందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలాల్లో, నియోజకవర్గాల్లో సర్వే పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని, క్షేత్రస్థాయిలో సర్వే తీరు పరిశీలిస్తారని, ఏదేని సమస్య వస్తే జిల్లా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సర్వేలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత, విద్యావివరాలు, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్లతో పొందిన ప్రయోజనాలు, వలస వెళ్లినవారి వివరాలు సేకరణ జరుగుతుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కుల అంశాలను ప్రధానంగా ఈ సర్వేలో గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా సర్వేలో ఎలాంటి అపోహలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ, నియోజకవర్గ నోడల్ అధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపిడిఓ భాస్కర్, సూపర్ వైజర్ ఉష, ఎన్యూమరేటర్ సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్ల ఫోన్ కాల్స్

**మోసపోతున్న వారు విశ్రాంత ఉద్యోగులే ఎక్కువ**

**సీనియర్ సిటిజన్ లను అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం**



**గోదావరిఖని :** సీనియర్ సిటిజన్స్ వయసులో ఉన్నప్పుడు క్షణం తిరికలేకుండా గడిపిన ఉద్యోగులు, వ్యాపారులు. వీరిలో అత్యధికులు ఒంటరిగా ఉంటున్నారు. మాట కలిపేవారి కోసం ఆశగా ఎదురు చూస్తూ కాలక్షేపానికి సోషల్ మీడియా ను ఆశ్రయిస్తుంటారు. ఈ బలహీనతనే సైబర్ నేరగాళ్ళు అవకాశంగా చేసుకొని ఫోన్లు చేస్తూ ప్రేమగా పలకరిస్తూ తరువాత సైబర్ నేరాలకు పాల్పడుతూ భయపెడుతున్నారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారు. దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ జాగృకత దివాస్ కార్య క్రమం లో భాగంగా డిజి షికా గోయల్ మేడమ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏస్టీపీసీ లోని మిలీనియం హాల్ లో సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథులు హాజరై సీనియర్ సిటిజన్ లను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.

ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ....ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహనా ఉండదని, సీనియర్ సిటిజన్ల పదవీ విరమణతో వచ్చిన గ్రాట్యూటీ. ఇతర సేవింగ్స్ కారణంగా వీరి ఖాతాల్లో పెద్దమొత్తంలో డబ్బుండే అవకాశముంది. ఉన్నతాధికారులైతే పించను కూడా భారీగానే ఉంటుంది. పైగా వీరి పిల్లలు చాలావరకు విదేశాల్లో ఉంటారు. ఇంకొందరు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెడుతుంటారు. బ్యాంకు ఖాతాలో చాలా పొదుపులు ఉంటాయని, సీనియర్ సిటిజన్‌లకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తక్కువ జ్ఞానం ఉంటుంది కనుక వారిని మోసం చేయడం సులభం అని సైబర్ క్రిమినల్స్ ముఖ్యంగా సిటిజన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు అన్నారు. స్టాక్ మార్కెట్, హోంలోన్స్, ఇన్సూరెన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ పేర్లతో మాయమాటలు చెప్పి మోసలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాము పంపించే వీడియో లింకులకు లైక్ కొడితే చాలు ఊహించనంత డబ్బు వస్తుంది అని, అమ్మాయిలతో వీడియో కాల్ చేయించి అవతలి వ్యక్తి దాన్ని రిసీవ్ చేసుకోగానే రికార్డు చేసి బెదిరించి డబ్బులు అడగడం డబ్బు ఇవ్వపోతే వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడడం దాంతో భయపడి చాలామంది డబ్బులు ఇస్తూనారు అన్నారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి. తెలియని సంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 నంబరుకి ఫోన్ చేయాలి సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, సీనియర్ సిటిజన్ పిటి స్వామి, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్.**




**కమాన్ పూర్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించా

## వ్యక్తిగత వివరాలు ఇవ్వను

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను సికింద్రాబాద్ లో ఎమ్మెల్యే పద్మారావు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర సర్వే పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నవి. గత ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించింది...ప్రతి వ్యక్తి యొక్క సమాచారం ప్రభుత్వం వద్ద ఉంది. అవసరం ఉంటే ఆ సర్వేను వాడుకోవచ్చు ప్రభుత్వం దగ్గర పూర్తి సమాచారం ఉందని అన్నారు. నేను వ్యక్తిగత వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా లేను. ఎందుకంటే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పటికి అమలు కాలేదని అన్నారు.

## కలెక్టరేట్‌లో కాటమయ్య కిట్లు పంపిణీ

**పాల్గోన్న మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ**

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహా, టిజిఐఐసి ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సెట్విన్ ఛైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి కల్లుగీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి బిసిలు, కులవృత్తుల సంక్షేమం పట్ల ఎంతో చిత్తశుద్ధి వున్నదని అన్నారు. గతంలో కల్లుగీత కార్మికులు చెట్లు ఎక్కేటప్పుడు అనేక ప్రమాదాలకు గురయ్యేవారని, దీంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురయ్యేవని మంత్రి పేర్కొన్నారు. కాటమయ్య కిట్లతో గౌడన్నలు ఇక నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వృత్తులు సంతోషంగా కొనసాగించుకోవచ్చని మంత్రి తెలిపారు. కల్లుగీత కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా సీఎం రేవంత్ రెడ్డిగారు పరిష్కరిస్తారని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. గౌడన్నలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవసరమైన అన్ని సహాయ,సహకారాలను అందిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల అసమానతలను తొలగించడమే లక్ష్యంగా చేపట్టి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా మంత్ర సురేఖ పిలుపునిచ్చారు.

## సమగ్ర సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ :** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని బి టి ఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## సర్వే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ స్థానిక సంస్థలు, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో, చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు, సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు.

Printed , Publisher , Edited and Owned by Rathod Raju , Printed at Jai Bhavani Printing Press , H.No. 2-42, Village : Jamidi Mdl. Ichoda Dist. Adilabad., State Telangana , Pin code – 504 307 ( T.S.) ,
TITLE CODE : TELTEL02020EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : republichindustan.rh@gmail.com , www.republichindustan.in ,